
Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI
Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 22 మంగళవారం సంపుటి : 28 సంచిక : 251

# ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పోరాడి అమరులైన పోలీసులను మరువరాదు



- మంత్రి డాక్టర్ డోలా



అగ్ని న్యూస్,ఒంగోలు(అక్టోబర్ 21): ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడే క్రమంలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువరాదు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు. సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.ఒంగోలు లోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ ,సెషన్స్ జడ్జి ఏ .భారతి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ 3వ అదనపు జడ్జి డి.రాములు, 7వ అదనపు జడ్జి రాజా వెంకటాద్రి ,8 వ అదనపు జడ్జి డి.అమన్ రాజా, డి ఎల్ ఎస్ ఏ జడ్జి శ్యామ్ బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర 20 సూత్రాలు ప్రోగ్రాం చైర్మన్ లంకా దినకర్, ఇతర పోలీసు అధికారులతో కలిసి మంత్రి డోలా అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించి,పుష్పాంజలి ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు.దేశ రక్షణ కోసం,శాంతి భద్రతల పరిరక్షణకోసం పనిచేసేలా పోలీసులను వెన్ను తట్టి ప్రోత్సహించి ఈవిధుల నిర్వహణ కోసం పంపిన కుటుంబ సభ్యులకు ప్రత్యేకముగా ఆయన నమస్కరించారు. వ్యక్తిగత జీవితం కంటే దేశ రక్షణకు, ప్రజల రక్షణకు శక్తి వంచన లేకుండా 2లో

## సదా మీ సేవలో...మీకు అందుబాటులో ఉంటాం



- సిఐ ప్రభాకర్ రావు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 21): సదా మీ సేవలో అనునిత్యం శాంతి భద్రతల పరిరక్షణకు అనునిత్యం మీకుఅందుబాటులో ఉంటామని సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటలు మీకు అందుబాటులో ఉండేవారు 2లో

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి



- ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 21): పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని మార్కాపురం పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పట్టణంలోని నాలుగు వీధుల్లో వారి సేవలు స్మరించుకుంటూ విద్యార్థులు, రాజకీయ నాయకులతో కలిసి సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలినీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా, సమాజ శ్రేయస్సే ఊపిరిగా, ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన పోలీస్ వీరులారా మీకు వందనం అంటూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి,వక్కలగడ్డ మల్లికార్జున,తాళ్ళపల్లి సత్యనారాయణ, నాలి కొండయ్య యాదవ్,మొద్దు వెంకటరెడ్డి, మౌలాలి, పరమేశ్వరరెడ్డి,కాకర్ల శ్రీనివాసులు,మొరబోయిన బాబు రావు,బీజేపీ నాయకులు కృష్ణారావు, సరోజిని,దేవిశెట్టి చంద్రశేఖర్,బొంతల కృష్ణ,చిన్నయ్య,జనసేన నాయకులు సాధిక్,ఎస్ఐ లు సైదు బాబు, గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు, శిక్షణ ఎస్ఐ రాజమోహన్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పోరాడి అమరులైన పోలీసులను మరువరాదు

మొదటి పేజి తరువాయి

కృషి చేస్తూ పోలీసులు చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని మంత్రి అన్నారు.అమరులైన పోలీసుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భముగా అందరికీ నమస్సుమాంజలులు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధినిర్వహణలో అశువులు బాసిన, అమర పోలీసు సోదరులకు భాష్పాంజలి ఘటిస్తూ యావద్భారత దేశం ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపు కుంటున్నదని, 1959 వ సంవత్సరము అక్టోబరు 21వ తేదిన జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తున గల దేశ సరిహద్దు అయిన లడఖ్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతములో భారత దేశం పై చైనా దురాక్రమణకు పాల్పడినదని, రక్తాన్ని గడ్డకట్టించే చలిలో దేశరక్షణ కోసం కాపల డ్యూటీ లో వుండి అకస్మాత్తుగా దొంగదెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటము చేసి 10 మంది జవాన్లు అశువులు బాసారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరము అక్టోబరు 21 న "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకుంటున్నామని, ఇటీవలే భారత ప్రభుత్వము అక్టోబరు 21వ తేదీని "నేషనల్ పోలీస్ డే " గా ప్రకటించిందని తెలిపారు.మన దేశ రక్షణ కొరకై సరిహద్దుల్లో, అహర్నిశలు విధినిర్వహణ చేస్తున్న మిలటరీ జవానులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ వున్నారని,అదే విధంగా మన సమాజ రక్షణ కొరకు శాంతి భద్రత పరిరక్షణలో మన పోలీసు సోదరులు విధినిర్వహణ చేస్తూ ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్చిన్నకర శక్తులతో నేరాలకు, ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి కంకణబద్దులై అమరులౌతున్నారన్నారు. వారి యొక్క త్యాగనిరతి నిత్య స్ఫూర్తిదాయకమని, విధినిర్వహణలో భాగంగా పోలీసు శాఖలో పనిచేసే మనందరికి ఉత్తేజాన్ని ఇవ్వాలని, వారు భౌతికంగా మృతి చెందినా, మన హృదయల్లో చిరస్మరణీయులుగా వున్నారని తెలియజేస్తూ ఈ రోజు "నేషనల్ పోలీస్ డే" గా జరుపుకుంటూ వారి బలి దానానికి "సెల్యూట్" చేద్దామన్నారు. గతంలో ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ,లేళ్ళ శంకర్, మోటా ఆంజనేయులు,కె.వి ప్రశాంతరావు, చప్పిడి వెంకట రత్నం,ఎస్ కె మహమ్మద్ రఫీ, ఈ.పవన్ కుమార్ ల త్యాగాలను ఎస్పీ కొనియాడారు. మరణించిన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖల ఆర్థిక చేయూతప్రకాశంజిల్లాకు చెందిన పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడి వారికి బహుమతులు అందజేశారు. అలాగే జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన యన్.నెమిలి రెడ్డి సతీమణి రాధ, జి.శివ ప్రసాద్ సతీమణి స్వర్ణ కుమారి, ఎస్ కె .అబ్దుల్ రహీమ్ సతీమణి షాహినా, యస్.రవి యొక్క మల్లేశ్వరి ల కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల కార్పస్ ఫండ్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఉప రవాణా శాఖ కమిషనర్ అర్.సుశీల, ఒంగోలు ఆర్డీఓ కె.లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, డాక్టర్లు, సీఐలు, ఆర్ ఐ లు ఎస్సైలు,అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సదా మీ సేవలో...మీకు అందుబాటులో ఉంటాం

మొదటి పేజి తరువాయి

పోలీసులే అన్నారు.ప్రజల కోసమే విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమర వీరులను స్మరించుకుంటూ ప్రతి ఏటా అమరవీరుల వారోత్సవాలను నిర్వహించుకుంటున్నామన్నారు. దేశవ్యాప్తంగా 216 మంది పోలీస్ సోదరులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారన్నారు.పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొద్దిసేపు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ చౌడయ్యతో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21):పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ కుమార్, రూరల్ సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులారా మీకు వందనం కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పట్టణంలోని నాలుగు వీధుల్లో వారి సేవలు స్మరించుకుంటూ విద్యార్థులు, రూరల్ సీఐ రామకోటయ్య, గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ కుమార్ ఆద్వర్యంలో పోలీసులు ర్యాలీ చేశారు.ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా, సమాజ శ్రేయస్సే ఊపిరిగా, ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన పోలీస్ వీరులారా మీకు వందనం అంటూ గిద్దలూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

## డి ఆర్ డి ఎ అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల సమావేశం



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21):పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన డి ఆర్ డి ఎ మండల అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో వి ఓ ఏ ల సమస్యలను పరిష్కారం చేయాలని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ కె. లక్ష్మీరెడ్డి, మండల అధికారులు ఎన్. రామ యోగయ్య, ఆర్. ఆనంద కుమారి, ఎల్. మాధవి, కె. నరేష్, పి. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పోలీసు అధికారులను సన్మానించిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21): ప్రజాసేవ పరమావధిగా భావించి, మన శ్రేయస్సు కోసం రేయింబవళ్ళు కష్ట పడుతూ తమ ప్రాణాలు వదిలిన పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని బిజెపి నాయకులు తెలిపారు. పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నేటి సమాజంలోపోలీసులు శక్తి అజరామరం వారిని గౌరవించడం ప్రతి పౌరుడు బాధ్యత గా భావించాలని కోరారు. వారి జ్ఞాపకంగా సోమవారం గిద్దలూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో గిద్దలూరు పట్టణ అర్బన్ సి ఐ కె సురేష్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల, జిల్లా ఏస్ సి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, జిల్లా ఒ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రము, సీనియర్ నాయకులు కమలా పాటి చంద్ర మోహన్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, అసెంబ్లీ ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,సురేష్ పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో భోజనం చేయాలంటే

## ఫోటో దిగాల్సిందే..!




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21): పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం దగ్గరలో అన్నా క్యాంటీన్ లో ఐదు రూపాయల భోజనానికి టోకెన్ తీసుకునేటప్పుడు ఫోటో ఫోటో దిగాల్సిందే..!ఇది అన్ని జిల్లాలలో అన్నిచోట్ల ఉన్నదని నేటి నుండి గిద్దలూరు లో కొత్తగా టిఫిన్ చేయాలన్న భోజనం చేయాలన్న తప్పనిసరిగా టోకెన్ తీసుకునేటప్పుడు ఫోటో దిగాలని అన్నా క్యాంటీన్ వారు చెబుతున్నారు..!దీని వలన పేదలకు ఐదు రూపాయల భోజనం అందుతుందని పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..!

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై నమ్మకం



### - ప్రభుత్వ వైద్యశాలలో బిడ్డకు జన్మనిచ్చిన సాఫ్ట్వేర్ ఇంజనీర్

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21): ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై నాకు నమ్మకం ఉంది అందుకే నేను ఇక్కడే ప్రసవం అయ్యాను అని గిద్దలూరు కు చెందిన మహిళ ముత్యాల కృష్ణవేణి తెలిపారు. వివరాల్లోకి వెళితే గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్లో నివాసం ఉంటున్న ముత్యాల కృష్ణవేణి స్వతహాగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు.ఆమె భర్త కూడా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు.ఆమె ప్రసవం కోసం తన పుట్టింటికి గిద్దలూరు కు వచ్చారు. గిద్దలూరు లోని ప్రభుత్వ వైద్యశాల నూరు పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చెందిందని తెలిసి సుఖ ప్రసవం కోసం ఆమె గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఎంచుకున్నారు. ఈ ఆసుపత్రిలో అయితే గైనకాలజిస్ట్ పీడియాట్రిషన్, అనెస్తటిస్ట్, జనరల్ సర్జన్ ఫిజీషియన్ లాంటి నిపుణులందరూ ఒకే ఆసుపత్రిలో ఉంటారు కాబట్టి ఏదైనా ప్రమాదం ఏర్పడినా సేవలందించడానికి అందరూ అందుబాటులో ఉంటారు కాబట్టి ప్రభుత్వాసుపత్రిని తాను సుఖ ప్రసవానికి ఎంచుకున్నట్టు తెలిపారు. ఆమె నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు ఆమెకు ఈనెల అక్టోబర్ 18 వ తేదీ సాధారణ సుఖ ప్రసవం చేశారు.కాన్పు అనంతరం బిడ్డకు చిన్నపిల్లల విభాగంలోని ఎన్ బి ఎస్ యు లో సేవలు అందించారు. తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉండడంతో ఆమె చాలా సంతృప్తి చెంది డిశ్చార్జ్ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి నాలుగు కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ఖాదరయ్య, చిన్నపిల్లల వైద్య విభాగం డాక్టర్లు డాక్టర్ సుధాకర్, డాక్టర్ గౌసియా ప్రసూతి, చిన్నపిల్లల వైద్య విభాగంలోని హెడ్ నర్స్ విజయ, ఇతర నర్సింగ్ స్టాఫ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణవేణి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పెద్ద బిడ్డకు కూడా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించినట్లు తెలిపారు.ఈ ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల పట్ల తమకు పూర్తి సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆదాం, ఆర్ ఎం ఓ డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలోని నాణ్యమైన సేవలను అందిస్తున్నట్లు వాటిని ప్రజలు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఎమ్మెల్యే ముత్తుములను మర్యాద పూర్వకంగా కలిసిన డిప్యూటీ తహసిల్దార్

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21): మండల నూతన డిప్యూటీ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన షేక్ నాయబ్, సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదగా పూర్వకంగా కలిసి పూలమాల, శాలువా వేసి సన్మానించారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.ఈకార్యక్రమంలో వీఆర్వోల సంఘం అధ్యక్షులు రంగయ్య, వీఆర్వో నాగేంద్ర, టీడీపీ నాయకులు గడ్డం భాస్కర్ రెడ్డి, షేక్ అత్తర్ దాదా, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# మా నాయకుని ఆరోపణలు వాస్తవమే




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 21): మా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ చెప్పిన మాటలు వాస్తవమని మీ నాయకులే అంటున్నారు. వాస్తవమా కాదా మీరే నిర్ణయం తీసుకుని సక్రమంగా మెలగాలని ఎస్టి నాయకులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై టిడిపి నాయకులు చేసినటువంటి ఆరోపణలు సరైనవి కావన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో రేషన్ బియ్యం దందా నడిపించడం లేదా? ఉద్యోగస్తులను బెదిరించి వాళ్ళని ఇబ్బంది పాలు చేయడం లేదా ? కాంట్రాక్టుల దగ్గర కమిషన్లు దండుకోవడం లేదా ? అని వారు ప్రశ్నించారు. పైసలు ఇస్తేనే పనులు చేస్తాము అంటున్న వసూల్ రాజా వాళ్ళు ఎవరో ఎవరికి తెలియని విషయం కాదు అన్నారు. ఒకవైపు తప్పులు చేస్తూ వాటిని కప్పి పుచ్చు కోవడానికి ఇలా ఆరోపణ చేయడం మొదటి నుండి ఈ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే మొదటి నుండి పార్టీ జెండాలు మోసిన నాయకులు కార్యకర్తలు పార్టీకి దూరమయ్యారని, ఈ విషయం ప్రతీ ఒక్కరికి తెలుసునన్నారు.. చివరకు మొదటి నుండి పార్టీకి పార్టీ కార్యక్రమాలకు దూరమైన విషయం అందరికీ తెలిసిందే అన్నారు.వారు పార్టీకి ఎందుకు దూరమయ్యారు ముందు అది ఆలోచించుకోవాలని వారన్నారు.మా ప్రభుత్వంలో ఇండ్ల స్థలాలు గానీ, పెన్షన్లు గానీ, రేషన్ కార్డులు లేనివారికి పార్టీ చూడకుండా కులం చూడకుండా మతం చూడకుండా సంక్షేమ ఫలాలు అందించామన్నారు. మీ నాయకులు మీ ఇన్చార్జి అధికారం చేపట్టిన నెల రోజులలోనే ఫీల్డ్ అసిస్టెంట్లను మార్చి, రేషన్ డీలర్లను బలవంతంగా తొలగించారని కాంట్రాక్టు ఉద్యోగులకు బెదిరించి మరి వారిని పక్కన పెట్టారని, అంతేగాక ముడుపులు పుచ్చుకొని మరి మీ పార్టీ వారికే కట్టబెట్టడం జరిగిందన్నారు. మీ కూటమి ప్రభుత్వంలో మీ నాయకుడు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అని చెప్పి ఎలక్షన్ ముందు హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక హామీ కూడా నెరవేర్చకుండా మాటలకే పరిమితమయ్యారని వారన్నారు.ఉచిత బస్సు ఎక్కడ, అమ్మఒడి ఎక్కడ, నిరుద్యోగులకు ఉద్యోగం, భృతి ఎక్కడ చెప్పుకుంటూ పోతే మీరు ఎన్నికల ముందు చెప్పినటువంటి హామీలతో ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మాటలతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు.అలాగే అమ్మకు వందనం లేకుండా నాన్నకు ఇంధనాన్ని మాత్రం పరచి ఆంధ్రప్రదేశ్ ను మద్యంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. మద్యం అమ్మకాల ద్వారా 571 కోట్ల ఆదాయం వచ్చిందంటూ లెక్కలు వేసుకుంటున్నారని అవి అక్క చెల్లెమ్మల తాళిబొట్లు కాదా అట్టువారి ప్రశ్నించారు. ఈ రోజున మద్యపానం ను ఒక ఆర్థిక వనరుగా చూసుకొని మధ్యతరగతి కుటుంబాలను తాగుబోతులుగా చేసి ఇల్లులు సైతం తాకట్టు పెట్టి మందుబాబులు తాగే పరిస్థితికి రాష్ట్రాన్ని మీరు తీసుకొచ్చా రన్నారు.అలాగే ఈ రాష్ట్రంలో మహిళలపై విద్యార్థులపై అత్యాచారాలు పెరిగిపోయాయి శాంతి భద్రతలు లేవు రాష్ట్రంలో రావణకాష్టం నడుస్తుందని వారన్నారు.ఈ ప్రభుత్వం కక్ష సాధింపుతో రాష్ట్రంలో అల్లకలోలం సృష్టిస్తోందని ఇవన్నీ మానేసి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని సరైన మార్గంలో ప్రభుత్వాన్ని నడపాలని వారు కోరారు. మరో మారు మా నాయకుడిపై అడ్డగోలుగా మాట్లాడితే ఖబర్దార్ అంటూ వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాములు నాయక్ వై సీ పీ ఎస్ టి విభాగ జిల్లా అధ్యక్షులు డి. హనుమా నాయక్ జిల్లా యూత్ విభాగ కార్యదర్శి లక్ష్మ నాయక్ మొదలగు వారు గిరిజన నాయకులు పాల్గొన్నారు.



# దాతల సహకారంతో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 21): కంభం మండలానికి చెందిన సయ్యద్ భాను బేగం పోలియో వ్యాధితో బాధపడుతూ గత కొన్ని నెలలుగా పింఛన్ తీసివేయడం, ప్రస్తుతం భాను గర్భవతిగా ఉండటం భర్త ఏ పని చేసుకోలేక భాను ను దగ్గర ఉండి చూసుకుంటూ డెలివరీ సమయం దగ్గర పడటంతో వారి కుటుంబ పరిస్థితి ఆర్థికంగా ఇబ్బందులతో సతమతమవుతున్న తరుణంలో సహాయం చేయమని కోరారు. దీంతో స్పందించిన పసుపులేటి అల్లూరయ్య, బట్టగిరి వెంకటరమణ ( లాయర్) దాతల ఆర్థిక సహకారంతో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సోమవారం భాను కుటుంబానికి నెల రోజులకు సరిపడు బియ్యము నిత్యవసర సరుకులు అందజేయడం జరిగినది ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన అల్లూరయ్య వెంకటరమణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి నిరుపేదలకు ఎవరైనా దాతలు ఆర్థిక సహాయం అందజేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించాలని కోరారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో చెలిమిళ్ళ వెంకటేశ్వర్లు, (టీచర్) హొంగార్డు నాయక్, హొంగార్డు చెన్నుపల్లి కాశయ్య, చెన్నుపల్లి సాయిచరణ్ పాల్గొన్నారు.

# జిల్లా స్కేటింగ్ పోటీలలో 26 పతకాలు సాధించిన రాక్ వెల్ విద్యార్థులు




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 21): ఇటీవల జిల్లా స్థాయి లో నిర్వహించిన స్కేటింగ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు 26 పతకాలు గెలుచుకున్నట్లు రాక్ వెల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్లు వెన్నా నాగార్జున రెడ్డి, సూర సింధుజలు తెలిపారు. మోక్షిత్, ఐక్య, గోపీచంద్ లు 3 బంగారు ,8 వెండి 15 కాంస్య మొత్తం 26 గెలిచారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గెలిచిన 26 పతకాలు వారి అద్భుతమైన ప్రదర్శన, కృషి అంకిత భావాన్ని ప్రతిబింబిస్తున్నాయని రాక్ వెల్ స్కూల్ అద్భుతమైన విధానాలు, నైపుణ్యాల సాధనలో దృష్టి పెట్టి విద్యార్థులకు స్ఫూర్తిని ఇచ్చిందని ఈ విజయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మంచి మార్గదర్శకంగా మారనున్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నవీన్ కుమార్, స్కేటింగ్ కోచ్ మోతీలాల్ లు ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల కృషి, ప్రగతిపై గర్వంగా ఉందని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# ఎమ్మెల్యే గారు ..! నోరు అదుపులో పెట్టుకో...!!

- టీడీపీ నాయకులు అబ్రహం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 21): మా అధినాయకుడు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లను విమర్శించే స్థాయి నీది కాదు అని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లింగాల అబ్రహం, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై ధ్వజమెత్తారు. అన్నా క్యాంటీన్ పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుపెట్టి ఐదు రూపాయలకే మంచి భోజనం సరఫరా చేస్తుండగా మీరు ఒక బిక్షగాడికి వేసినట్లుగా మాట్లాడడం నీ అహంకారం నీ పొగరు మాటలకు రాష్ట్ర నియోజకవర్గ ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఒకవేళ నీకు వేల కోట్లు ఆస్తిపరుడవై ఉండొచ్చు కానీ నోరు జాగ్రత్తగా మాట్లాడడం నేర్చుకో ముందు సంస్కారం నేర్చుకో సభ్యత గా మాట్లాడడం నేర్చుకో అవినీతి గురించి మీరా మాట్లాడేది మీ నాయకుడు సురేష్ గత ఐదు సంవత్సరాలు చేసిన అవినీతి పరాకాష్టకు చేరి చివరికి చొక్కా ఇప్పుకున్న మీ నాయకుడు ఇక్కడి నుండి పంపేశాడు. ఇసుక దోపిడీ మీ ప్రభుత్వంలో మీ నాయకుడు మా నియోజకవర్గంలో ఎన్ని కోట్లు స్వాహా చేసింది మీకు తెలియదా మీరు నీటి బిల్లులు ట్యాంకర్ నీళ్లు తోలకపోయినా కొన్ని ప్రాంతాల్లో తోలినట్టు ఎన్ని కోట్లు దోపిడీ చేసినందుకు చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. రెండిటి మీదే చర్చకు మా దగ్గర సరైన ఆధారాలతో సిద్ధంగా ఉన్నాం. నువ్వు సిద్ధమా ప్రెస్ మీట్ లు పెట్టి నోటికొచ్చిన అబద్ధాలను మాట్లాడడం సరికాదన్నారు. మీ నాయకుడు వెలుగొండ ప్రాజెక్టు కాలువ పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం చేయుచుండగా రైతులను నియోజకవర్గ ప్రజలను మోసం చేయడం కరెక్ట్ కాదు సార్ అని మీ జగన్ ను ఎందుకు ప్రశ్నించలేదని, దళితులను ఊచకోత కోస్తూ అనేక హింసలు గురి చేస్తుండగా ఎందుకు ప్రశ్నించలేదు అని ప్రశ్నించారు. డాక్టర్ సుధాకర్ చిత్రహింసలు చేసి చంపేసిన సంఘటన మీకు గుర్తు లేదా, మీరు నీళ్ల ట్యాంకర్ బిల్లులు ఎన్ని కోట్లు తీసుకొని ప్రభుత్వ నిధులను దుర్వినియోఇం చేసినట్లు ప్రాథమిక విచారణలో మండల స్థాయి అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయినట్లు జిల్లా ఉన్నతాధికారులు కూడా నివేదిక సమర్పించారన్నారు. నీటి బిల్లులపై సమగ్ర విచారణ జరిపితే ఎన్ని కోట్లు నీ కార్యకర్తల ద్వారా నీకు చేరింది అతి త్వరలోనే తెలుస్తుందని, మా నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి గ్రామమును సందర్శించి ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తున్న మా ఇన్చార్జి గారిపై నిందలు వేయడం నీకు సరికాదన్నారు. ట్రాన్స్ఫర్ విషయం డబ్బులు తీసుకున్నారు అని మీరు అనడం సబబు కాదు వాస్తవాలు తెలుసుకోండి ఎక్కడైనా ఎవరి దగ్గరైనా ఒక పైసా తీసుకొని ఉంటే మీరు నిరూపించాలని ఛాలెంజ్ చేసారు. ఇకమీదట అబద్ధాలు మాటలు మాట్లాడితే నియోజకవర్గ ప్రజలు తిరగబడతారని జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే చంద్రశేఖర్ కు హితవు చెప్పారు.

# ప్రమాదపు గుంత ను పూడ్పించిన సిఐ సుబ్బారావు



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 21) : దొంగలను పట్టుకోవడం,లాఠీకి పని చెప్పడమే కాదు సామాజిక స్పృహ కూడా పోలీసుల స్వంతం అని నిరూపించారు మార్కాపురం పోలీసులు.సిఐ సుబ్బారావు, సిబ్బంది తో కలిసి సోమవారం సాయంత్రం అప్సర బార్ ఎదురుగా ఉన్న గుంత ను దగ్గరుండి పూడిపించారు. గుంత తో వాహన చోదకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. అగ్ని న్యూస్ లో ప్రమాదపు గుంత ఎమరు పాటు లో ఉంటే తంటా శీర్షికన కథనం ప్రచురించింది.దీనిపై స్పందించిన సిఐ సుబ్బారావు,సోమవారం గుంత ను పూడ్పించి, శభాష్ పోలీస్ అనిపించుకున్నారు.

## అగ్ని వార్తకు స్పందన



### ప్రమాదపు గుంత.. ఎమరు పాటు లో ఉంటే తంటా..!!

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 18) : పట్టణంలోని అప్సర బార్ ఎదురుగా ప్రధాన రహదారిపై అడుగు వెడల్పు, దాదాపు అడుగు లోతు తో ఒక గోతి ఏర్పడింది. ఆర్టీసి బస్టాండ్ నుండి దోర్నాల బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలు ఈ రహదారి నుండి వెళుతుంటాయి. ఈ గుంతలో చిన్న చిన్న వాహనాలు పడి ఇబ్బందులు పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. చిన్నపాటి మరమ్మతులతో ఆ గుంత పూడ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. దీంతో చిన్న చిన్న కార్లు, ఆటోలు, బైకులు ఈ గుంతలో పడి ఇబ్బందులు పడ్డ సందర్భాలు జనం చూస్తూ ఉన్నారు. ఇటీవల కాలంలో రెండు మూడు సార్లు బైక్ లు ప్రమాదానికి గురయ్యాయి.ఐనా అధికారులకు మాత్రం స్పందన రావడం లేదు. తాజాగా కురుస్తున్న వర్షాలతో గుంత పూడి పోవడంతో కొత్తగా ఈ మార్గంలో వచ్చేవారు అక్కడ గుంత ఉందని తెలియక కారును తీసుకెళ్లి గుంతలో దించిన సందర్భాలు కూడా ఉన్నాయి. నిత్యం పోలీస్ అధికారులు ఈ దారినే ప్రయాణిస్తుంటారు. నాలుగు రాళ్లు వేసి చిప్స్ పోస్తే ఆ గుంత పూడ్చే అవకాశం ఉంది. అయితేమట్టి పోసి గుంత పూడ్చామంటూ బిల్లులు పెట్టుకోవడం, వర్షానికి ఆ మట్టి కొట్టుకుపోవడం సాధారణంగా మారింది.ఇప్పటికైనా అధికారులు ఆ గుంతలో నాలుగు రాళ్ళు వేసి చిప్స్ పోస్తే వాహన చోదకులు సంతోషిస్తారనే విషయం గుర్తించాలి.

# డా. ఆదాం కు అభినందనలు తెలిపిన యాదవ జేఏసీ సభ్యులు




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21): పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆదాంకు హాస్పటల్ సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందడంతో వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. డాక్టర్ ఆదామ్ సేవలు అద్వితీయమని ప్రజలు వారి సేవలను వినియోగించుకోవాలని గిద్దలూరు నియోజకవర్గ యాదవ జేఏసీ అధ్యక్షులు ఒబిలి బోయిన వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఓ వెంకటయ్య, నంద్యాల పీరయ్య, పోలెబోయిన ఐతం రాజు, గుమ్మ శేఖర్అడపాల నాగమణి, బీసీ నాయకులు కోటిలింగాచారి, నన్నే బోయిన రాజయ్య, బంగారు పద్మనాభచారి పాల్గొని డాక్టర్ కు శుభాభినందనలు తెలియజేసి శాలువా పూల మాలతో సన్మానించారు.

# మేమున్నాం సేవాసమితి ఆధ్వర్యంలో దస్తగిరమ్మ కు నివాళి



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21): పట్టణం లోని సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం మేమున్నాం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రేమ పేరుతో మోసపోయి మరణించిన దస్తగిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల లోని విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు అఘాయిత్యాలు దాడుల గురించి అప్రమత్తంగా ఉండే విదంగా విద్యార్థులను అవగాహన కల్పించే విదంగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లా అశోక్ రెడ్డికళాశాల చెర్మన్ రంగస్వామి రెడ్డి, చిన్ని ఏడుకేషన్ సొసైటీ అధ్యక్షులు మాగులూరి శ్రీకాంత్,దివ్య హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు లోక్కు శరత్,పలువురు స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



### తహసిల్దార్ విజయభాస్కర్

అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 21): మండలంలో ఉండే ప్రజలు తమ సమస్యల పై పలు రకాల అర్జీలను ప్రతి సోమవారం నిర్వహించేహొమీకోసం కార్యక్రమంలో అర్జీలు అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ యు. విజయభాస్కర్ తెలిపారు. ఈ మీకోసం కార్యక్రమం ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయం లోహొ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మండలం లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 2 అర్జీలు వచ్చాయని తెలిపారు. మండలంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, తమ భూ సమస్యలు పరిష్కరించాలంటూ పలువురు అర్జీలు ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు.

## పిడుగు పడి గేదె మృతి




అగ్ని న్యూస్,తర్లుపాడు(అక్టోబర్ 21) : మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నుండి వెళ్లే పాటి మీద గడ్డి మేయడానికి వెళ్లిన గేదె సోమవారం సాయంత్రము పిడుగు పాటు కి మృతి చెందింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో పాటు పిడుగు పడి తర్లుపాడు గ్రామానికి చెందిన దుగ్గెంపూడి సుబ్బారెడ్డి అనే రైతు కు చెందిన 60 వేల విలువ చేసే గేదె పిడుగు పడి మృతి చెందింది. దీంతో గేదె యజమాని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఉద్యాన పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన



అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 21): మండలం లోని తాడివారిపల్లి, నాగేండ్లముడిపి, చెన్నారెడ్డిపల్లి, తర్లుపాడు, తదితర గ్రామాలలోని ఉద్యాన పంటల ప్రస్తుత పరిస్థితులను ఉద్యాన శాఖ అధికారి దాసు రమేష్ పరిశీలించి ప్రాథమిక అంచనాలను ప్రభుత్వాలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అధిక వర్షాలకు ఉద్యాన పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మిరపలో ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లెటర్ నీటికి 10 గ్రాములు యూరియా మరియు 10 గ్రాముల పంచదార కలిపి ద్రావణాన్ని వారం రోజులు 2 సార్లు పిచికారి చేయాలని,మొక్కలు వడబడి తలలు వాల్చినట్లయితే లీటర్ నీటికి 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం చేయాలని తెలిపారు. 3 ఇనుప ధాతు లోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనబడితే 10 గ్రాముల లీటర్ నీటికి 50 గ్రాములు అన్న భేదితో పాటు ఒక నిమ్మ చెక్క రసం కలిపి పిచికారి చేయాలని సూచించారు. మొక్కలు తేరుకున్న తర్వాత తర్వాత స్థూలపోషకాల మిశ్రమాన్ని 5 గ్రాములు లీటరు నీటికి మరియు సూక్ష్మ పోషకాలు మిశ్రమాన్ని 2. 5 గ్రాములు లీటరు నీటికి ఒకదాని తరువాత ఒకటి వారం రోజులు వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పిచికారి చేయాలని, వేరు కుళ్ళు ఆశించిన పొలాలలో కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు లేదా కార్బెండిజమ్ 10 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి ద్రావణాన్ని మొక్కలు మొదట్లో మొదలల్లో పోయాలని తెలిపారు. పంట ఆశించే వివిధ రకాల గొంగళి పురుగుల నివారణకు క్లోరి ఫైరిఫాస్ 2.5 మి.లీ లేదా అసెంఫేట్ 1.25 గ్రా !! లేదా నోవాల్యూరాన్ 0. 75 మి.లీ వంటి కీటకనాశని మందులను పిచికారి చేయాలన్నారు. బొప్పాయిలో కొత్తగా మొక్కలు నాటినప్పుడు అధిక వర్షాల వలన నీరు నిలవకుండా మురుగు నీటి వసతి కల్పించాలన్నారు. అధిక వర్షాల వలన మొక్కలు పసుపు రంగులోకి మారడం, కాండం కుళ్ళు వంటి లక్షణాలు ఉన్నట్లయితే రెడోమిల్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి, ఎలైట్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్కలు మొదల్లో పోయాలని సూచించారు. కూరగాయలలో పడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గరగా మట్టిని ఎగదోయాలని,మొక్కలు సరిపోయిన అంత ఆకు కొమ్మలతో ఉన్నట్లయితే 13-0-45 ను 3 శాతం నీళ్లతో రెండు గ్రాముల యూరియా ద్రావణాన్ని 2 లేదా 3 సార్లు వారం రోజులు పిచ్చికారి చేయాలని తెలిపారు.

## మందు బాబులకు బంపరాఫర్



### - తగ్గింపు ధరలతో మద్యం అమ్మకాలు

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 21) : పట్టణం లోని మద్యం వ్యాపారుల మధ్య పోటీ మందు బాబులకు కలిసొస్తుంది. పోటా పోటీగా వ్యాపారం నిర్వహించే వ్యాపారులు ముఖ్యంగా బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు మద్యం ప్రియులను రాబట్టడం కోసం ధరలు తగ్గించి అమ్మకాలు చేపట్టారు. మార్కాపురం పట్టణంలోని ద ఫ్యూషన్ రెస్టారెంట్ లో ధరలు తగ్గించి అమ్మకాలు చేశారు. విషయం తెలుసుకున్న మందు బాబులు పోలో మంటూ సదరు బార్ కి బారులు తీరారు. దీంతో ఇతర బార్ల యాజమాన్యం కూడా ఇదే దారి పట్టారు. ఇలా ఆదివారం మద్యం ఏరులై పారింది అన్నట్లు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లింది. అయితే ఈ బంపరాఫర్ తో మందు బాబులు ఎంజాయ్ చేస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
22 మంగళవారం , అక్టోబర్ 2024

## తిరుమల పవిత్రత పరిరక్షణకై సిఎం చంద్రబాబు స్పందించకపోవడం దురదృష్టకరం





### - బీసీవై పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ రావెళ్ల భాగ్యలక్ష్మి

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 21): తిరుమల తిరుపతి పవిత్రత, పరిరక్షణే ధ్యేయంగా రాజకీయాలకు అతీతంగా అడుగులు వేస్తున్న బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ తిరుమలలో డైరీ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను లేఖతో అభ్యర్థించిన చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ రావెళ్ల భాగ్యలక్ష్మి ఎద్దేవ చేశారు. శ్రీవారి లడ్డు ప్రసాదం తయారు చేసేందుకు టీటీడీకి వెయ్యి గోవులను అందించి, గోశాలలో లక్ష ఆవులు అయ్యే విధంగా కృషిచేసి శ్రీవారికి సొంత డైరీ ని  ఏర్పాటు చేస్తామని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ మాట ఇస్తున్న ముఖ్యమంత్రి ఎందుకు పట్టించు కోవడంలేదని భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. దేశ విదేశాల ప్రజలు ఆరాధించే శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదం పై రగడ జరుగుతున్న నేపథ్యంలో బీసీవై పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఆమోదించాలని ఆమె కోరారు. శ్రీవారి పవిత్రత కాపాడేందుకు రాజకీయాలను పక్కన పెట్టాలని, శ్రీవారికి సొంత డైరీ ఏర్పాటుపై మీ సమాధానం కావాలని భాగ్యలక్ష్మి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## రీ సర్వే సమస్యలపై గ్రామసభలు




అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 21):జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వుల మేరకు మంగళవారం గంగుపల్లి (కారుమానుపల్లి), 23న జగన్నాథపురం, 24 న సురేపల్లి, 25న పత్తెపురం, 26న కందల్లపల్లి, 29న సీతానాగుల వరం, 30న జంగంరెడ్డి పల్లి లలో తర్లుపాడు మండలం నందు రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామములలో రీ సర్వే సమస్యల పై గ్రామ సభలు నిర్వహించి సమస్యలు వున్న రైతులనుంచి అర్జీలు స్వీకరించబడునని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలో రిసర్వే డిప్యూటీ తహశీల్దార్ , మండల డిప్యూటీ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ మొదలగు అధికారులు  సంబంధిత రికార్డులతో హాజరవుతారు అని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏ ఇ ఆదినారాయణ కు ఘన సత్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 21) : మార్కాపురం మున్సిపాలిటీ ఏఈ గా సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వినుకొండ వెళుతున్న సందర్భంగా కౌన్సిలర్ లు, వైకాపా నాయకులు ఆధ్వర్యంలో సోమవారం ఎఈ ఆదినారాయణ ను ఘనంగా సత్కరించారు. వైసిపి నాయకులు ఉత్తమ కుమార్ ఆధ్వర్యంలో లో దుశ్శాలువాలతో,పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఆదినారాయణ మార్కాపురం పట్టణంలో సుమారు ఏడు సంవత్సరాలు నిధులు నిర్వహించారు. పుర ప్రజల మన్నలను పొంది ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ మార్కాపురం అభివృద్ధికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ 2 చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్ లు సిరాజ్, ముంగమూరి శీను, చిన్న శిక్షావలి,  దొడ్డ భాగ్యలక్ష్మి,నాగ అరుణ, భాను, దేవ కరుణమ్మ,  కరిముల్లా బుర్రి కాటమయ్య,  రోజ్ లిడియా, కరీంసా సతీష్ లు  పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసుల అమరవీరుల దినోత్సవం




అగ్నిన్యూస్,కంభం(అక్టోబర్21): పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా కంభం  పట్టణంలోని వెంకటేశ్వర మహల్ సెంటర్ నందు కంభం, బేస్తవారిపేట  పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులైన పోలీసుల త్యాగాలనుగుర్తుచేసుకున్నారు.

## జూనియర్ అటవీశాఖ అధికారుల అసోసియేషన్ కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 21): స్థానిక జడ్ పి బాలుర ఉన్నత పాఠశాలలో ఏ పి జూనియర్ అటవీశాఖ అధికారుల అసోసియేషన్ మార్కాపురం యూనిట్ కు ఎన్నికలను రాష్ట్ర నాయకులు హాజరు అయి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం యూనిట్ నుండి 70 మంది సభ్యులు హాజరయ్యారు. ముందుగా సమావేశం నిర్వహించి కింది స్థాయి సిబ్బంది యొక్క సమస్యలపై చర్చించి ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో నూతన యూనియన్ నాయకులను ఎన్నుకోగా అన్ని పోస్ట్ లు ఏకగ్రీవం అయ్యాయి. మార్కాపురం యూనిట్ ప్రెసిడెంట్ గా ఎఫ్ ఎస్ ఓ షేక్ కరీముల్లా, వైస్ ప్రెసిడెంట్ గా ఎఫ్ బి ఓ శశి భూషణ్ యాదవ్, జనరల్ సెక్రటరీ యం. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎఫ్ బి ఓ జి. సుధాకర్,జాయింట్ సెక్రటరీ గా ఎఫ్ బి ఓ టి. బాలకుమారి ట్రెజరర్ గా ఎఫ్ బి ఓ షేక్ అబ్దుల్ జబ్బార్ లను ఎన్నుకున్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 21): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్య నాయకులతో సమావేశమై అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నవంబర్ – 26వ, తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు టీడీపీ శ్రేణులకు సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నూతన సభ్యత్వ విధానంలో రూ. 100 లు చెల్లించి, సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా రూ. 5 లక్షల రూపాయలు సహజ మరణానికి రూ. 10 వేలు భీమా వర్తిస్తుందన్నారు. నియోజక వర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభత్వ నమోదు పై అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యం





అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 21):ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేస్తున్న ప్రణాళికల లో భాగంగా సోమవారం మండలంలోని కోమటి కుంట వద్ద యాక్సిడెంట్స్ జోన్ ను సీఐ సుబ్బారావు రూరల్ ఎస్సై అంకమ్మరావు తో కలిసి పరిశీలించారు. అక్కడున్న ఇబ్బందులను సి ఐ స్థానికులను అడిగి తెలుసుకున్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

## ఏపీటీడీసీ చైర్మన్ బెరంపార్క్ పరిశీలన



(అగ్ని ప్రతినిధి,అమరావతి)ఇటీవల వరదలవల్ల దెబ్బతిన్న బెరంపార్క్ ను ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పరిశీలించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జరిగిన నష్టం పై అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. హాస్పిటాలిటీ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగించేందుకు అవసరమైనచర్యలు యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా బెర్మ్ పార్క్ యూనిట్ కి నష్టం జరిగిందని, దీన్ని మామూలు స్థితికి తీసుకురావడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటామని, అవసరమైన ప్రభుత్వ సహాయం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ పరిశీలనలో చైర్మన్ వెంట ఏపీటీడీసీ చీఫ్ ఇంజనీర్ నరసింహారావు, సూపర్నెంట్ ఇంజనీర్ ఈశ్వరయ్య, విజయవాడ డివిజనల్ మేనేజర్ చైతన్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)